క్లుప్తంగా

దోమెడలో వైద్యశిబిరం

మంగపేట: మండలంలోని దోమెడలో బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో 58 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి గ్రస్తులకు మందులను పంపిణీ చేశారు. ఏడుగురు జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అదే విధంగా తోగులు, వాగుల్లోని కలుషిత నీటిని తాగకుండా స్వచ్ఛమైన కాచి చల్లార్చిన నీటిని వడపోసి తాగాలని అన్నారు. మలేరియా, డెంగీ వంటి రక్త పరీక్షలు చేయించేందుకు ప్రైవేటు వ్యక్తుల వద్దకు వెళ్లొద్దని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా పొందాలని సూచించారు.

పుస్తకాల పంపిణీ

వెంకటాపురం(కె): మండలంలోని సుడిబాక ఎంపీపీఎస్‌లో చదువుకుంటున్న 23 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన సాయి మెస్ యజమాని రంజిత్ తన కూమారుడు భార్గవ్‌సాయి పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సవలం పుల్లారావు, సుమతి, సన్నీ, చిడెం సాయిప్రకాష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల బైక్ ర్యాలీ

వెంకటాపురం(కె): తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారంతో పదో రోజుకు చేరుకుంది. సీఐటీయు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్షుడు కట్ల నర్సింహచారి, పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, దేవరకొండ లక్ష్మణరావు, సమ్మయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

హర్షం..

వాజేడు: తెలంగాణ ప్రచార కమిటీ కో కన్వీనర్‌గా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నియమించడం పట్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాట్ల సీతరామరాజు మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయం వలన కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తల్లండి ఆదినారాయణ, సోసైటి ఉపాధ్యక్షుడు జగన్నాధరాజు, నాయకులు కాకర్లపూడి విక్రాంత్, ప్రసాదబాబు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా సభలు

ములుగు: జిల్లా కేంద్రంలోని డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే జిల్లా మొదటి మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఎండీ షఫీఅహ్మద్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఉదయం 10 గంటల నుంచి మహాసభ ప్రారంభం కానుందని, జిల్లాలోని సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మండల కమిటీల ఎన్నిక

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిధి గృహంలో బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్ట మురళి కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై కమిటీ ఎన్నిక ప్రకియను కొనసాగించారు. మండల కన్వీనర్‌గా గగ్గూరి రమేష్, మండల ఉపాధ్యక్షుడిగా బట్ట శ్రీనివాసరావు, మండల యూత్ కన్వీనర్‌గా వెన్నెల నవీన్, మహిళ సంఘం మండల అధ్యక్షురాలిగా పిల్లాల లీలా రాణి, కార్యదర్శిగా పెనుమచ్చా మాధురిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిని రంజిత్, అల్లా రాణి, శ్రీకాంత్ గౌడ్, మంచెర్ల నాగేశ్వరావు , తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ స్కూల్‌లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జీవన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మోడల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో మాడిపోయిన అన్నం వడ్డిస్తున్నారని, టాయిలెట్స్ సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. సంవత్సరం నుంచి సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు పట్టిచుకోకపోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఓ 46 రద్దు చేయాలి

ములుగు: జీవో 46 ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి దరాఖాస్తు చేసుకున్న అభ్యర్థులు శనివారం రోడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022లో కానిస్టేబుల్ నియామకంలో భాగంగా జీఓ 46 ను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. దీంతో ములుగు జిల్లాకు కేవలం 2 శాతం పోస్టులు కేటాయించారని తెలిపారు.

ఆణిముత్యాలకు ఆర్థిక కష్టాలు

- కూలీ కుమారులు ఐఐటీకి ఎంపిక
- అడ్డుపడుతున్న పేదరికం
- దాతల సాయం చేయాలని వేడుకోలు



దాతల సాయం కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఏటూరునాగారం: వారిది పేద కుటుంబం. అయినా పేదరికాన్ని నిలదొక్కుకుంటూ అక్షరాలకు అర్థం తెచ్చిన ఆణిముత్యాలు ఆ కుటుంబంలో మెరిసారు. కూలి దొరికితే గాని రోజు గడవని కుటుంబంలో చదువులతల్లి కనికరిస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందులతో చదువులు ముందుకు సాగలేక, వెనుకకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఆ విద్యార్థులు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రొయ్యూర్ గ్రామానికి చెందిన సుందిల్ల కొండయ్య, లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తెకు వివాహం చేసి అత్తగారింటికి పంపించారు. పెద్ద కుమారుడు సుందిల్ల వెంకటేష్, రెండో కుమారుడు సుందిల్ల శ్రీనివాస్ ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్‌జేఎస్ గౌలిదొడ్డి కళాశాలలో పూర్తి చేశారు. కుమారుడిని ఇంటర్ చదివించేందుకు దారి ఖర్చులు, ఇతర ఖర్చులను సమకూర్చేందుకు కుటుంబ సభ్యులు సతమతం అవుతూ నెట్టుకొచ్చారు. సుమారు రూ. 3లక్షల వరకు అప్పు చేసి వారికి కావాల్సిన చదువు మెటీరియల్‌ను సమకూర్చారు. సుందిల్ల వెంకటేష్ 2021–22 విద్యా సంవత్సరంలో ఐఐటీలో 1232 ర్యాంక్‌ను సాధించారు. ఎస్సీ కోటలో ఉత్తరాఖాండ్‌లో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ సీటును సాధించి తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఏడాది రెండో కుమారుడు శ్రీనివాస్ ఐఐటీ లో 2004 ర్యాంక్ సాధించడంతో పశ్చిమబెంగాల్‌లోని బీటెక్ మైనింగ్‌లో సీటు దక్కించుకున్నాడు. ఇద్దరు పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదు. ఆర్థిక పరిస్థితులు అంతతంతా మాత్రమే ఉండడంతో అప్పులు చేసి పిల్లలకు పంపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని, దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని తండ్రి కొండయ్య వేడుకుంటున్నారు. దాతలు 7893061611 ఫోన్‌పే చేయాలని వేడుకుంటున్నారు.



వెంకటేష్



శ్రీనివాస్

ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

మంగపేట: టైలర్ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న మేరు కుల అభివృద్ధి కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ తాళ్ళ సంపత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కమలాపురంలో శనివారం జరిగిన మేరు సంఘం నూతన కమిటీ ఎన్నికకు ఆయన హాజరై మాట్లాడారు. టైలర్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి చేతివృత్తి ఆర్థిక సాయాన్ని అందరికీ ఇవ్వాలని అన్నారు. అదే విధంగా 50 సంవత్సరాల వయస్సు ఉన్న వారందరికి ఆసరా ఫించన్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల స్కూల్ యూనిఫాం కుట్టు పనిని స్థానిక మేరు కుల సంఘాలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికలకు ఆ సంఘం జిల్లా ఎన్నికల కన్వీనర్ గూడూరు బాలాజీ, వరంగల్ ఎన్నికల కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కొత్తకొండ వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా పాడిశెట్టి వినయ్‌కుమార్, కోశాధికారిగా గంగపురం బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా రాజుల దేవి, నర్సింహస్వామి, కొత్తకొండ రవి, రాజుల అశోక్, పాడిశెట్టి శ్రీనివాస్, బుర్రా వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా గంగాపురం రుద్రయ్య, మునిగాల సంపత్, కొత్తకొండ గోపి, గంగాపురం వీరేష్, దీకొండ మురళీకృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శులుగా సింగు శ్రీనివాస్, పాడిశెట్టి గణేష్, సోమ లక్ష్మణ్, సింగు సీతారాం, ఓడపల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు నూతన నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు కొండ సత్యనారాయణ, కీర్తి రాజు, ఆ సంఘం మండల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోనస్ చెల్లించాలి

వెంకటాపురం(కె): తునికాకు బోనస్ డబ్బులను తక్షణమే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ అన్నారు. మండల కేంద్రంలోని తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. 2016 నుంచి తునికాకు కార్మికులకు ప్రభుత్వం తునికాకు బోనస్ సొమ్మును చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. బోనస్ డబ్బులు చెల్లించాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బోనస్ డబ్బులు చెల్లించక పోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యానం వాసు, కట్ల నర్సింహాచారి తోట నాగేశ్వరావు, పర్శిక రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మరింత భారం



టేకుమట్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె ప్రకటించడంతో విద్యార్థులకు పుస్తకాలతో పాటు, మధ్యాహ్న భోజన టిఫిన్లు మరింత భారంగా మారాయి. ఐదవ తరగతి లోపు విద్యార్థులు ఉన్న పుస్తకాలనే మోయలేక ఇబ్బంది పడుతుంటే దానికి తోడు మరొక బ్యాగ్‌లో మధ్యాహ్న భోజనాన్ని వెంట తీసుకువెళ్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పుస్తకాల బరువు, రెండు చేతుల్లో టిఫిన్ కవర్లు తీసుకెళ్తున్న విద్యార్థులు శనివారం మండల కేంద్రంలో పాఠశాలకు వెళ్త ఇబ్బంది పడ్డారు.

బహుజన రాజ్యం సాధిస్తాం



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

మంగపేట: మహనీయుల వారసుడు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని సాధిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ములుగు అసెంబ్లీ ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. మండల కేంద్రంలో బీఎస్పీ మండల స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మేకల నర్సింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ వీరబోయిన రాజేందర్, సతీష్, జిల్లా అధ్యక్షుడు నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాడపాక రాజశేఖర్ వర్మ, జిల్లా మహిళా కన్వీనర్ గుంటపూడి తిరుమల, జిల్లా అసెంబ్లీ ఇన్‌చార్జ్ భిక్షపతిగౌడ్, అధ్యక్షుడు ఎంపెల్లి వీరస్వామి, మీడియా ఇన్‌చార్జ్ మందపెల్లి సతీష్, మండల నాయకులు నరేష్, అనసూర్య, స్వప్న, అశోక్, తేజు, సందీప్, రాజేస్, భానుప్రకాష్, రఘు, రజిత హాజరయ్యారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



హెచ్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మంగపేట: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ శనివారం వినతి పత్రం అదించారు. భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యమానికి పాఠశాలల ప్రధానోపాధాయులు సహకారం అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, మండల అధ్యక్షురాలు పర్వీన్, కార్యదర్శి రమణ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



వాజేడు: మండల పరిధిలోని చిన్నగొల్లగూడెంలో గల గుడుంబా స్థావరాలపై పేరూరు ఎస్సై హరీష్ శనివారం దాడులు నిర్వహించారు. చిన్నగొల్లగూడెం గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి నాటు సారాయితో పాటు ముగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన దాదా సహెబ్, సలీం, లక్ష్మిలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



యువకులతో మాట్లాడుతున్న ఎస్సై సురేష్

కన్నాయిగూడెం: యువత వ్యసనాలకు దూరం ఉండి సన్మార్గంలో నడవాలని స్థానిక ఎస్సై సురేష్ సూచించారు. మండలంలోని బుట్టాయిగూడెంలోని ప్రధాన రహదారిపై యువకులు, మహిళలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. గ్రామాల్లోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. గుట్కా, గంజాయి, మద్యం, వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాన్నారు. విద్యలో రాణిస్తు ఉన్నత స్థానాల్లో నిలవాలన్నారు. గ్రామంలో ప్రభుత్వ నిషేధిత కల్తీ గుడుంబ అమ్మకాలను మహిళలు ముందుండి నిర్మూలించాలని సూచించారు. చాలా మంది యువకులు గుడుంబకు బానిసై కుటుంబాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

చేయూత..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన ఎర్రోళ్ల నీలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్ట మురళీకృష్ణ చేయూతనందించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి 50 కిలలో బియ్యం అందించారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

‘ఆరోపణల్లో వాస్తవం లేదు’

ములుగు: డిప్యుటేషన్ల హవా శీర్షికతో శనివారం ప్రచురితమైన కథనంలో వాస్తవం లేదని డీఈఓ పాణిని, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ అన్నారు. ఈ మేరకు వారు సాక్షితో శనివారం మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో పాఠశాలల అవసరం మేరకు తీర్మాణం ప్రకారమే ఆమోదం తెలిపామన్నారు.

కోతి విన్యాసాలు



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పోస్టుమెట్రిక్ హాస్టల్ పక్కనే ఉన్న వాహనాల సర్వీసింగ్ సెంటర్ వద్ద వేలాడదీసిన టైర్‌పై కోతి విన్యాసాలు చేసింది. టైర్‌పై నిలబడి ఊయ్యాల ఊగడంతో పాటు రకరకాల విన్యాసాలు చేసింది.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కన్నాయిగూడెం: జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠిని మండలంలోని బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. పార్టీ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు ఘన స్వాగతం



కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

ములుగు: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠిని శనివారం ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి సతీశ్, ఆర్థిక కార్యదర్శి సూర్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కసన్‌సింగ్, మహిళా ఉపాధ్యక్షురాలు లలిత, బండారు జగదీశ్, అజ్మీర దశరథ్, రామ్మూర్తి, శ్యాంసన్, శ్రీనివాస్‌నాయక్, జయశ్రీ పాల్గొన్నారు.

పదో తరగతి చదవాలంటే పొరుగూరికి వెళ్లాల్సిందే



ఆటోలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

ఏటూరునాగారం: మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలోని విద్యార్థులు పదో తరగతి చదవాలంటే పొరుగున ఉన్న ఏటూరునాగారంకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రానికి 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్నబోయినపల్లిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యాబోధన లేకపోవడంతో మండలంలోని శివాపురం, గోగుపల్లి, చిన్నబోయినపల్లి, పెద్దవెంకటాపురం, షాపుల్లి, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లోని విద్యార్థులు ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్‌కు నిత్యం ఆటోలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు సొంత ఖర్చులతో ఆటోలో ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. చిన్నబోయినపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కేవలం షెడ్యూల్ ట్రైబ్స్ మాత్రమే చదువుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇతర విభాగాలకు చెందిన విద్యార్థులు స్థానికంగా చదువుకునే వీలు లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువుకు దూరమవున్నారు. పాఠశాల సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి చదువు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి స్థానిక పాఠశాలలో పదో తరగతి విద్యాబోధన జరిగే విధంగా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

నులి పురుగులను నివారించాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి నరేష్

మంగపేట: పిల్లలను అనారోగ్య బారిన నెట్టే నులిపురుగులను నివారించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అల్లి నరేష్ కోరారు. మండలంలోని మంగపేట, చుంచుపల్లి పీహెచ్‌సీలో వైద్యాధికారులు, సిబ్బందితో శనివారం టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న నులిపురుగుల నివారణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నులిపురుగుల వలన పిల్లల్లో వచ్చే అనారోగ్య సమస్యలను వివరించారు. అనంతరం వైద్యాధికారి యమున మాట్లాడుతూ పిల్లల కడుపులో నులిపురుగులు ఉండటం వలన వారు తీసుకునే ఆహారం వాటికి చేరడంతో పిల్లలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. నులిపురుగులను నిర్మూలిస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అందుకు గాను 01 నుంచి 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలందరూ ఆల్బెండాజోల్ మాత్రలను తీసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతో పాటు ఇంటి వద్ద ఉండే పిల్లలందరికీ మాత్రలు తినిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్, మండల ఇంచార్జ్ ఎంఈఓ రాజేష్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సీహెచ్‌ఓ సత్యవతి, హెచ్‌వి గంగమ్మ, హెచ్‌ఈ జయశ్రీ, చుంచుపల్లి పీహెచ్‌సీ శైలజ, హెచ్‌వి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘వేదవ్యాస’లో గ్రీన్ కోన్ ఉత్సవం



గోరింటాకుతో పాఠశాల బాలికలు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని వేదవ్యాస పాఠశాలలో బాలికలు గ్రీన్ కోన్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా బాలికలు మైదాకును చేతులకు అలంకరించుకొని ఉత్సవాన్ని జరుపుకున్నారు. ఆషాడమాసంలో ఆడపిల్ల తమ చేతులకు, కాళ్లకి గోరింటాకు పెట్టుకుంటారు. ఆషాడమాసంలో కలిగే వాతావరణ మార్పుల వలన శారీరంలో ఉన్న వేడిని తగ్గించి రోగ నిరోధకశక్తి పెరిగేందుకు గోరింటాకు దోహదపడుతుందని అన్నారు. అనంతరం స్కూల్ లీడర్ ఎన్నిక నిర్వహించగా కామ అరవింద్ ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరమల్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొత్తికోయలు జాగ్రత్తలు పాటించాలి



వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

వెంకటాపురం(ఎం): వర్షాకాలం దృష్ట్యా గొత్తికోయలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ సూచించారు. మండలంలోని అడవిరంగాపురం పరిధిలోని బండ్లపాడు గొత్తికోయగూడెంలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి 89 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 67 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. రాత్రివేళల్లో దొమతెరలు వాడాలని గొత్తికోయలకు సూచించారు. అనారోగ్యానికి గురైతే స్థానిక ఎఎన్ఎంలకు, ఆశ వర్కర్లకు సమాచారం అందించాలన్నారు. జ్వరాలు, వాంతులు, విరోచనాలకు గురైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఉప కేంద్రంలో వైద్య సేవలు పొందాలని గొత్తికోయలకు సూచించారు. మూఢనమ్మకాలను నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, సీహెచ్‌ఓ సదానందం, హెల్త్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఎల్‌టీ కృష్ణ, స్టాఫ్‌నర్సు జ్యోతి, ఎఎన్ఎం శోభారాణి, ఆశ వర్కర్లు కవిత, అన్నపూర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు నాయీబ్రాహ్మణుల మద్దతు



ఏటూరునాగారం: కార్మికులకు మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు



మంగపేట: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు

ఏటూరునాగారం: మండలంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు లక్ష్మణ్, మహేందర్, రాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు 10 రోజుల నుంచి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరియైనది కాదన్నారు. ఎన్నో కష్టాలను అధిగవిస్తూ పనులు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం సరైన న్యాయం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రహ్మణ సంఘం నాయకులు నర్సింహరావు, ఎలకంటి శ్రీనివాస్, మహేందర్, రవి, రాజారం, జీపీ కార్మికులు వెంకన్న, రాజు, లాలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం పదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కమిటీ సభ్యుడు చీకుర్తి కొమిరెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ తక్షణమే స్పందించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలలో ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, అర్హతను బట్టి సిబ్బందిని వెంటనే పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 60 ప్రకారం కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీపీ కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. పంచాయతీ కార్మికులు దశరథం, నర్సింహారావు, శ్రీనివాస్, రవి, ఆదినారాయణ, జేఏసీ మండల అధక్షుడు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, రామదాసు, మహేష్, వెంకటేశ్వర్లు, శ్రీను, రవి, రాజు, మాజిద్‌ఖాన్, నిఖిత తదితరులు పాల్గొన్నారు.